"సిలువను గూర్చిన వార్త, నశించుచున్నవారికి వెఱ్ఱితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1 కొరింథీ 1:18).

### ఈరోజు నీవు మరణిస్తే

# నీ నిత్యత్వం ఎక్కడ ఉంటుంది - స్వర్గంలోనా, నరకంలోనా?

(దయచేసి ఈ సందేశం కోసం కొన్ని నిముషాలు వెచ్చించు. నీవు దేవునితో పాటు పరలోకంలో ఉండాలని ఆయన ఇష్టపడుతున్నాడు.)

పరలోకం లేదు, నరకం లేదు అని చాలామంది అనుకుంటారు. అయితే ఈ రెండు స్థలాలూ వాస్తవమని దేవుని **ఏకైక** వాక్యమైన పరిశుద్ధ గ్రంథం అనగా బైబిల్ చాలా తేటగా చెబుతోంది: "అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి–నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన **రాజ్యమును** స్వతంత్రించుకొనుడి. ... అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి– శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. ...వీరు **నిత్యశిక్షకును** నీతిమంతులు **నిత్యజీవము**నకును పోవుదురు" (మత్తయి 25:34,41,46).

**నరకమనేది బాధాకరమైన స్థలం:** నరకం గురించి యేసు చెప్పిన మాటలు: "నరకమున వారి పురుగు చావదు, అగ్ని ఆరదు" (మార్కు 9:48, యెషయా 66:24), "నిత్యాగ్ని" (మత్తయి 18:8, 25:41), "నరకాగ్ని" (మత్తయి 5:22, 18:9), "అగ్నిగుండము" (మత్తయి 13:42, 50), "ఏడ్పును, పండ్లు కొరుకుటయు" (మత్తయి 8:12, 22:13, 25:30), "నిత్యశిక్ష" (మత్తయి 25:46), "వెలుపటి చీకటి" (మత్తయి 8:12, 22:13). "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" (ప్రకటన 20:15). "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). అయితే అది అపవాదికీ, వాని దూతలకు సిద్ధం చేయబడింది గనుక మనం ఈ స్థలంలోనికి రావడం దేవునికి ఇష్టం లేదు.

**అలాగైతే, ఈ శిక్షకు కారణం ఏమిటి?**

దానికి జవాబు– **పాపము**. దేవుని నుంచి నిన్ను వేరుపరచే ప్రతిదీ (మాట, క్రియ, తలంపు...) పాపమే. పుట్టుకతోనే పాపులమైన మనం అప్పటినుంచి పాపంలోనే బ్రతుకుతున్నాం. దేవుడు పరిశుద్ధుడు గనుక పాపం మనల్ని దేవుని నుంచి వేరుచేస్తుంది. "ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12). "ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము" (రోమా 6:23).

**ఏకైక దైవవాక్కు అయిన పరిశుద్ధ గ్రంథం (బైబిల్) నుంచి పాపానికి కొన్ని ఉదాహరణలు:** "లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు నేత్రాశయు జీవపు డంబమును" (1 యోహాను2:16). "సకల దుర్నీతియు పాపము" (1 యోహాను 5:17). "లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును" (మార్కు 7:21,22). "పిరికివారును, అవిశ్వాసులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" (ప్రకటన 21:8). "గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధమైన దేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైనదానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు" (ప్రకటన 21:27). "వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడై యున్న లోభియైనను క్రీస్తుయొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును" (ఎఫెసీ 5:5). "శరీర కార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" (గలతీ 5:19–21). "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగలవారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు" (1 కొరింథీ 6:9,10). "వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీ యొక్క స్వాభావిక ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, ... ఒకరియెడల ఒకరు కామతప్తులైరి" (రోమా 1:26,27).

**విగ్రహారాధన–** పేరుకు క్రైస్తవులమని చెప్పుకునేవారు చేసే పరిశుద్ధుల పూజ, మరణించిన వారికి ప్రార్థనలు చేయడం, చనిపోయినవారికోసం ప్రార్థించడం.... వంటివి కూడా విగ్రహారాధనే. మొదటి ఆజ్ఞను మీరటం – "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను ...." (నిర్గమ 20:3–5). యేసు తప్ప మరొక మధ్యవర్తి లేదు: "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు" (1 తిమోతి 2:5).

**వ్యభిచారం–** పెళ్లికి ముందు; పెళ్లి అయిన తర్వాత ఇతరులతో లైంగిక సంబంధాలు కలిగియుండటమే వ్యభిచారం. జారత్వము అనే మాటకు బైబిల్ ఇచ్చిన నిర్వచనం 'పెళ్లికి ముందు కలిగియుండే లైంగిక సంబంధం'. భార్యాభర్తల మధ్య ఉండే లైంగిక సంబంధమే దేవుడు ఆమోదించే సంబంధం. "నేను (యేసు) మీతో చెప్పునదేమనగా– ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును" (మత్తయి 5:28).

**విడాకులు–** "నేను (యేసు) మీతో చెప్పునదేమనగా– వ్యభిచార కారణమును బట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు; విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు" (మత్తయి 5:32). "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" (హెబ్రీ 13:4). "కాబట్టి దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని (యేసు) వారితో చెప్పెను" (మార్కు 10:9). (ఈ సమస్యకు పవిత్ర గ్రంథం చూపించే పరిష్కారాలను దయచేసి మీరు ప్రార్థనాపూర్వకంగా పాటించండి: "స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి... పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, ... దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:22, 25)).

**త్రాగుడు, ధూమపానం, ఆత్మహత్య, మాదకద్రవ్యాలు, పచ్చబొట్లు...–** "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు." (1 కొరింథీ 3:16,17). "చచ్చినవారికొరకు మీ దేహమును చీరుకొనకూడదు, పచబొట్లు మీ దేహమునకు పొడుచుకొనకూడదు; నేను మీ దేవుడైన యెహోవాను" (లేవీ 19:28). వీటి జాబితాకు అంతం లేదు. ఈ చర్యలన్నీ మనలోని పాపపు స్వభావానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.
**ఇప్పుడు, నీవు పాపివి అనే ఒప్పుదల నీలో కలిగిందా? అలాగైతే, దేవునితో సమాధానపడేందుకు నీకో అవకాశం ఉంది.**

## దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు, నీవు నశించిపోవటం ఆయనకు ఇష్టంలేదు.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). "గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని" (యోహాను 10:10). "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము" (రోమా 6:23). "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8).

చాలా తరచుగా ప్రజలు తమ దృష్టికి మంచిగా **అనిపించే** వారిసొంత మార్గాల్లో దేవుణ్ణి చేరుకోవాలని ప్రయత్నిస్తుంటారు.

**ఏ మార్గమూ దేవుని యొద్దకు చేరదు... ఒక్కటి తప్ప... అదే కల్వరి సిలువ మార్గం!**

"యేసు– నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6).

## యేసే ఏకైక మార్గం

"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను" (1 తిమోతి 1:15). "ఆ కుమారుని (యేసు) యందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది" (కొలస్సీ 1:14). "దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన (యేసు) రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7). "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ.కా. 4:12).

**నీవు దేవుని బిడ్డగా ఎలా మారగలవు? యేసును నీ రక్షకునిగా స్వీకరించు/అంగీకరించు.**

"ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురు" (అపో.కా. 16:31). "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12). "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9). "మనమాయనయందు దేవుని నీత అగునట్లు పాపమెరుగని ఆయనను (యేసును) మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీ 5:21).

**యేసు క్రీస్తు సిలువవేయబడటం గురించి ఎన్నో శతాబ్దాల క్రితమే యెషయా ప్రవచించాడు:** "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను, మన వ్యసనములను వహించెను; అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను; మన దోషములను బట్టి నలుగగొట్టబడెను; మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను; అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:4,5). "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను" (1 పేతురు 2:24). "ఇంతగొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించుకొందుము?" (హెబ్రీ 2:3). "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింథీ 6:2).

**దయచేసి నీవు ఇప్పుడే యేసుక్రీసును నీ ప్రభువుగా స్వీకరిస్తావా? ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు!**

**క్రీస్తును నీ వ్యక్తిగత రక్షకునిగా నీవు ఎలా స్వీకరించగలవు?**
నీవు పాపివి అనే వాస్తవాన్ని అంగీకరించి, నీ పాపముల విషయమై పశ్చాత్తాపపడు. యేసు క్రీస్తు నీ పాపాల కోసం కల్వరి సిలువపై మరణించి, మూడవ దినాన సమాధినుండి లేచాడని విశ్వసించు. దుఃఖముచేత కృంగిన మనస్సుతో ఈ మాటలు యేసయ్యతో చెప్పు: **"నా ప్రియమైన యేసు ప్రభువా, నేను పాపినని ఒప్పుకొని, నీ క్షమాపణకై వేడుకుంటున్నాను. నా పాపముల కోసం నీవు మరణించి, మృతులలోనుండి మూడవ దినాన తిరిగి లేచావని నేను నమ్ముతున్నాను. నా పాపముల నుండి నేను వైదొలగి, నిన్ను నా హృదయంలోనికి, జీవితంలోనికి రమ్మని ఆహ్వానిస్తున్నాను. నా ప్రభువుగా, నా రక్షకునిగా నిన్ను నమ్మి, వెంబడించాలనుకుంటున్నాను. నీ పరిశుద్ధమైన నామంలోనే ప్రార్థిస్తున్నాను, ఆమేన్.'**

**నువ్వీ ప్రార్థన నిజంగా చేసినట్లయితే నీవు రక్షణ పొందావు, తిరిగి జన్మించిన అనుభవం నీవు కలిగియున్నావు.**
"నీవు వెళ్లి ఇక పాపము చేయకుము" (యోహాను 8:11). ఆయనయందు నిలిచి వుండు– ఎందుకంటే "ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు" (1 యోహాను 36).

ఇప్పుడు నీకు పాపము నుండి, మరణ భయం నుండి స్వేచ్ఛ లభించింది; నీ పేరు జీవగ్రంథములో ఉంది, నీ పరలోకానికి వారసుడవయ్యావు.

అయితే ఇంతటితో అయిపోలేదు; బైబిల్ గ్రంథాన్ని నమ్మి, దానిని పాటించే ఒక సంఘాన్ని కనుగొని, బాప్తిస్మం పొందు. పరిశుద్ధ గ్రంథం ఏమి చెబుతుందంటే: "మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపో.కా. 2:38).

**నీటి బాప్తిస్మము:** "...తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి" (మత్తయి 28:19) అని యేసు చెప్పాడు. నీటి బాప్తిస్మం అనేది మన పాపములు శుద్ధిచేయబడ్డాయనేందుకు సూచనగా మారుమనస్సు తరువాత జరిగే కార్యం. ఇది దేవుని ఆజ్ఞకు మనం చూపే విధేయతకు నిదర్శనం. నీటి బాప్తిస్మం అంటే చిలకరింపు కాదుగాని 'నీటిలో ముంచటం' అని అర్థం. నీటి బాప్తిస్మం తీసుకునే ప్రతి ఒక్కరూ దాని భావమేమిటో గ్రహించాలి; కాబట్టి, శిశువులకిచ్చే బాప్తిస్మం లేఖనానుసారమైంది కాదు. బాప్తిస్మం పొందాలంటే ఒక వ్యక్తికి మారుమనస్సు, రక్షణ అనుభవం ఉండాలి. నీటి బాప్తిస్మం అనేది ప్రాచీన పురుషుడు, అతని మరణపు క్రియలతో సమాధిచేయబడి, క్రీస్తునందలి నూతన జీవంలోనికి తిరిగిలేవడానికి సాదృశ్యంగా ఉంది (రోమా 6:1–18). "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:27). ఒకసారి మీరు నీళ్లలో బాప్తిస్మం తీసుకున్న తరువాత, పరిశుద్ధాత్మ (త్రిత్వములోని మూడవ వ్యక్తి) బాప్తిస్మము పొందుతారు.

**పరిశుద్ధాత్మ బాప్తిస్మము–** దేవుని వరం. "మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరు" (అపో.కా. 1:5) అని యేసు చెప్పాడు. "పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి

యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొ.కా. 2:1-4). నీవు శక్తిని పొందిన తర్వాత, నీకు పరిశుద్ధాత్మ ఫలాలు, వరాలు పొందుతావు. నీవు భాషల్లో మాట్లాడతావు, ఈ లోకంలో శక్తివంతమైన పరిశుద్ధ క్రైస్తవజీవితం జీవిస్తావు, క్రీస్తుకు సాక్షిగా ఉంటావు. ప్రతి నిజక్రైస్తవుడూ ఒక మిషనరీయే.

**యేసు త్వరగా వస్తున్నాడు**. "ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము" (1 థెస్స 4:16,17). కాబట్టి దయచేసి ఈ శుభవార్తను అందరికీ తెలియజేసి, సాధ్యమైనంత ఎక్కువమందిని రక్షించు.

**యేసుక్రీస్తు పాపులను రక్షిస్తాడు, రోగులను బాగుచేస్తాడు, పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు, త్వరలో మహారాజుగా వస్తాడు. ఆయనకు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉండు.**

క్రమం తప్పకుండా నీ పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌ను చదువు, కుమారుడైన యేసు క్రీస్తు నామంలో పరిశుద్ధాత్మ శక్తితో తండ్రియైన దేవునికి ప్రార్థించు, పరిశుద్ధాత్మచేత నడిపించబడే సంఘానికి హాజరవ్వు, క్రీస్తు గురించి లోకానికి సాక్షిగా జీవించు.

మీరేదైనా సమస్యలో ఉంటే (అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగం...), మీకోసం మేం ప్రార్థనచేస్తాం;
ఈ పరిచర్య గురించి మీకు ఏవైనా ప్రశ్నలున్నా, నిజమైన బైబిల్ సత్యాల గురించి మీకు మరింత వివరణ కావాలన్నా;
లేదా భారతదేశంలోను, ఇతర దేశాల్లోనూ ఉజ్జీవం కోసం మాతో కలిసి ప్రార్థించాలనుకున్నా, దయచేసి, ఈ చిరునామాకు మమ్మల్ని సంప్రదించండి:


**SWMI,**
POST BAG NO.4,
KUNNOM P.O., MAVELIKKARA,
ALLEPPEY DISTRICT,
KERALA STATE, INDIA - 690108
E-Mail: ReviveIndia2012@gmail.com

www.shalomworldmission.org